సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం, 25 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 146
పేజీలు: 08 | వెల: రూ.2:00




## ఉగ్రకదలికలపై దృష్టిసారించిన ఎన్ఐఏ

**సిరాజ్ చుట్టూ దర్యాప్తును ముమ్మరం**

హైదరాబాద్,మే24(సాక్ష్యం): ఉగ్రకదలికలపై తీవ్ర దృష్టిసారించిన జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ, హైదరాబాద్‌లో కీలకంగా మకాం వేసిన సిరాజ్ అనే వ్యక్తి చుట్టూ దర్యాప్తును ముమ్మరం చేసింది. గత ఏడు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షల శిక్షణ పేరుతో హైదరాబాద్‌లో తిష్ట వేసిన సిరాజ్, పక్కా వ్యూహంతో కార్యకలాపాలను సాగించినట్లు అధికారులు గుర్తించారు. సిరాజ్‌తో

మిగతా 2 లో..



## ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదు

**ప్రపంచ దేశాలకు ఇదే సందేశం తెలిచేస్తాం**
**భారత ప్రతినిధి బృందం నేత శశిథరూర్ పోస్ట్**

న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదనే సందేశం ప్రపంచానికి ఇస్తాం అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ తెలిపారు. ఇది మా బాధ్యత. వాస్తవానికి దూరంగా ఎలాంటి ప్రకటనలు చేయం అని ప్రకటించారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను

మిగతా 2 లో..



# వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం

## వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం




న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు

మిగతా 2 లో..

## ఏ లక్ష్యం అసాధ్యం కాదు

**కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి**
**మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి**
**నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ**
**సీఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు**
**ఢిల్లీలో నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం**

న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్

మిగతా 2 లో..

# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

## ఆర్ఆర్ఆర్‌కు నిధులు మంజూరు చేయండి

- ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి
- కుమారస్వామికి సీఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు- చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్

మిగతా 3 లో..




# మా పార్టీలో అంతర్గత.. ప్రజాస్వామ్యం

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్,మే24(సాక్ష్యం): పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది.

మిగతా 3 లో..

## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

**బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజేపీ ద్రోహం**
**దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఏపీని నిలదీయాలి**
**మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్**

హైదరాబాద్,మే24(సాక్ష్యం): తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం

మిగతా 2 లో..

## నివేదిక ఆధారంగా చర్యలు

**నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్**

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు
- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట,మే24(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

మిగతా 3 లో..

# కేరళను తాకిన రుతుపవనాలు

- 16ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఏపీలోకి ప్రవేశించే అవకాశం
- రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



తిరువనంతపురం,మే24(సాక్ష్యం): నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు

మిగతా 3 లో..



## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

**పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు**

న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. దిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత

మిగతా 3 లో..

## గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- రోడ్ల నిర్మాణాల్లో అటవీ అధికారులు ముందుకు రావాలి
- అటవీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



హైదరాబాద్,మే24(సాక్ష్యం): గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని, గూడాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 3 లో..

## సంపాదకీయం

### దుబారా పథకాలను సమీక్షించాలి !

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కొత------÷ఖర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.




# వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు– చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉ ందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు– సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు– రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ–, స్పోర్ట్స్ యూనివర్సిటీ–, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే–టె–డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్–1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్షయాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది . గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు– చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఒరఉ కక్షా యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.





## ఏ లక్ష్యం అసాధ్యం కాదు

**మొదటిపేజీ తరువాయి..**

సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.
ఢిల్లీలోని భారత్ మండపంలో నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ– తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది.జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ–వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు– అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు– పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

**మొదటిపేజీ తరువాయి..**

నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఉగ్రకదలికలపై దృష్టిసారించిన ఎన్ఐఏ

**మొదటిపేజీ తరువాయి..**

కలిసి ఉన్న సమీర్ అనే వ్యక్తి - హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ చేసినట్లు- తెలిసింది. గత సంవత్సరం నవంబరు 22న ముంబయి అంధేరిలో జరిగిన ఓ మత కార్యక్రమానికి సిరాజ్, సమీర్ హాజరైనట్లు- విచారణలో వెల్లడైంది. అందులో అధాన్ ఖురేషి, దిల్వాన్, మొహిసిన్ షేక్, జసీర్ అలియాస్ అమన్,




ఫహాద్, అమిర్ అన్సారీ వంటి వ్యక్తులెందరికీ సంబంధించిన సంబంధాలు కూడా వెలుగుచూశాయి. ఒమన్, సౌదీ దేశాల నుంచి సిరాజ్, సమీర్లకు ఆర్థిక సాయం అందినట్లు గుర్తించిన అధికారులు, ఆ ఛానెళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే యూపీకి చెందిన బాదర్ అనే వ్యక్తి, ఫర్హాన్ మోయినుద్దీన్ అనే వరంగల్ యువకునితో సిరాజ్ సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. బాదర్‌తో సిగ్నల్ యాప్ ద్వారా కాంటాక్ట్‌లో ఉండటం, ఫర్హాన్ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాల గాలింపు చర్యలు కొనసాగించడం ప్రస్తుతం దర్యాప్తులో కీలకాంశంగా మారింది. సిరాజ్ స్థాపించిన సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్న ఇతరులను కూడా గుర్తించే ప్రయత్నంలో ఉన్న ఎన్ఐఏ, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఉగ్రవాద అనుకూల స్వభావమున్న యువకులతో సంబంధాలను విపులంగా పరిశీలిస్తోంది. సిరాజ్, సమీర్ల ఎ÷-లాన్ ఏమిటన్నదానిపై క్లారిటీ- కోసం అధికారులు మరింత లోతుగా ఆరా తీస్తున్నారు. ఈ విచారణతో పాటు-, ఇతర అనుమానాస్పద చర్యలను పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకునే దిశగా భద్రతా సంస్థలు సన్నద్ధమవుతున్నాయి.

## ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదు

**మొదటిపేజీ తరువాయి..**

ఎండగట్టేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రపంచదేశాలకు బయల్దేరింది. ఈసందర్భంగా దేశం తరపున గళం విప్పేందుకు వెళ్తున్నామంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. దీన్ని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. నేను గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, అమెరికాకు వెళ్లే అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. దేశం తరపున గళం విప్పేందుకు వెళ్తున్నాం. ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకి తప్ప ద్వేషం, ఉగ్రవాదానికి చోటు- లేదని భారత్ విశ్వసిస్తోంది. ఇది ప్రపంచానికి తెలియచేడమే మా లక్ష్యం. జై హింద్' అని శశిథరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' రూపంలో ఉగ్రస్థావరాలపై ఉక్కుపాదం మోపాయి. పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయి.



తర్వాత పాక్ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం ఈ దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. అందులోభాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-న్న విషయం తెలిసిందే. మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు-చేయగా.. వాటిలో మూడు బృందాలు ఇప్పటికే పలు దేశాలకు వెళ్లాయి. మిగిలిన నాలుగు బృందాలు విదేశాలకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆ నాలుగు బృందాలతో సమావేశమయ్యారు. అందులో శశిథరూర్ బృందంతో పాటు- భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్, ఎన్సీపీ(ఎస్పీ) నేత సుప్రియా సూలే, భాజపా నేత బై జయంత్ పాండా నేతృత్వం వహిస్తున్న బృందాలు ఉన్నాయి. ఆయా బృందాల సభ్యులకు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిణామాల గురించి మిస్రీ వివరించారు.

## యాదాద్రిలో భక్తుల రద్దీ

### దర్శనాలకు గంటల సమయం

యాదగిరిగుట్ట,మే24(సాక్ష్యం): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం కావడంతో భారీగా తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి. కొండ కింద ఆధ్యాత్మిక వాడలోని రహదారులు, పార్కింగ్ ప్రాంతం, వ్రత మండపం, పుష్కరిణి ప్రాంగణం, మండపాలు కిక్కిరిశాయి. రద్దీ అధికంగా ఉండటంతో కొండపైకి వాహనాలను వెసులుబాటును బట్టి అనుమతిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ధర్మ దర్శనానికి 3గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2గంటల సమయం పట్టింది. వివిధ ఆర్జిత పూజల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కింద ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీసులు ట్రాఫజక్ క్రమబద్ధీకరణ చేశారు.

## మరోమారు దేశంలో కరోనా
# డేంజర్ బెల్స్

మొదటిపేజీ తరువాయి..

సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు- ఇమ్యూనిటీ- తగ్గడం కూడా మరో సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు



కారణంగా పేర్కొంది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించినట్లు- ఇండియన్ సార్స్- కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా.. ఎల్‌ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## చిత్తవుతున్న ధాన్యం రైతులు

దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

ఆదిలాబాద్,మే24(సాక్ష్యం): ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## పెరిగిన ధాన్యం దిగుబడులు


మద్దతు ధరలకు కొనుగోళ్లు

భద్రాద్రి కొత్తగూడెం,మే24(సాక్ష్యం): గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి కూడా ఎక్కువగా పెరిగిందని అధికారులు అంటున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

ఇద్దరు మావోయిస్టుల మృతి

రాంచీ,మే24(సాక్ష్యం): జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.



# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

రైల్వేలైన్ ఏర్పాటు- చేయాలని ప్రధానిని కోరారు. హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి- ÷-టటె-డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



## కేరళను తాకిన
# రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి..

కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25



రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది.
28న ఆదిలాబాద్, కుమ్రంభీ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## నివేదిక ఆధారంగా
# చర్యలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు- చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమీషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

## నేడు ఎన్‌డిఏ సీఎంలతో ప్రధాని భేటీ

న్యూఢిల్లీ,మే24(సాక్ష్యం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, -టెర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టు-బడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మా పార్టీలో అంతర్గత..
# ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..



మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలనుకుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జిషీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్అన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

మొదటిపేజీ తరువాయి..



రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు. అటవి చట్టాలను ఉల్లంఘించాలని తాము చెప్పడం లేదని మంత్రి సీతక్క అన్నారు. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు. ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటు-లోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయని వాపోయారు. వన్యప్రాణులకు ప్రమాదమని రహదారులు వేయనీయకపోతే ఎలా అని ప్రశ్నించారు. వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా అయితే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయని.. వాటిని వర్తింపజేసి ములుగు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి తదితర ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలని సూచించారు. మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి సీతక్క కోరారు.


### బహిరంగ ప్రకటన

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ చాకలి రాములు కుమారుడు చాకలి శ్రీనివాస్ గారు,** వికారాబాద్ జిల్లా, పరిగి మండలం, పరిగి గ్రామంలో గల సర్వే నెం. 291 మరియు 295 లో గల, ప్లాట్ నెం. 57, మరియు దీని యొక్క **సరిహద్దులు ఉత్తరం:** 25' వెడల్పాటి రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 59 మరియు 64, **తూర్పు:** ప్లాట్ నెం. 65, **పశ్చిమం:** ప్లాట్ నెం.58 కలిగిన పై నిర్మించబడిన, ఇంటిని **బొమ్మ సాయి బాబు మరియు ఎండి ఉస్మాన్** నుండి కొనుగోలు చేయుటకు ఋణం పొందుటకు, శంశాబాద్‌కు చెందిన ఫైలు నెంబర్ 7001230002299 కలిగిన దానిని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో 07-02-2001 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 508/2001, **(అమ్మినవారు: శ్రీ మహ్మద్ అజాక్ అలీ మరియు కొన్నవారు చిరంజీవి సుంకరి స్వరూపరాణి మైనర్ సంరక్షకుడిగా తండ్రి: భీమయ్య)** రిజిస్టర్డ్ ఆఫీస్ పరిగిలో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఒకటి ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్‌ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులుపై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకందారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**(LIC HFL కోడ్ HY-VNA-00001)**
**ప్లాట్ నం.205, ఎస్వీ ఆర్కేడ్, డాక్టర్స్ కాలనీ, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా.**
**ఫోన్ నం. 6301426732**

## తల్లిదండ్రి లేని పిల్లలకు ఆపన్న హస్తం

**సాక్ష్యం( పాపన్నపేట మే 24)**
మండల కేంద్రం పరిధిలోని తల్లిదండ్రులు లేని కుర్తివాడ చిన్నారుల కు ఆర్థిక చేయూత నిచ్చుటకు గాను పి ఆర్ టి యు టి ఎస్ పాపన్నపేట



మండల శాఖ పిలుపు మేరకు పాపన్నపేట మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుండి అపూర్వ స్పందన వచ్చింది . సీఆర్పి దేవయ్య ద్వారా పూర్తి సమాచారం తెలుసుకొని పిల్లల కనీస అవసరాల కొరకు మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 26 వేల రూపాయల ఆర్థిక చేయూతనిచ్చారు. ఈ రూపాయలను పీ ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ ,జిల్లా కార్యదర్శి స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్, మండల కార్యదర్శి నాగేశ్వర్, జిల్లా బాధ్యులు సాయిలు, మధుసూదన్ మరియు సిఆర్పి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందుతాయి :ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, మే 24 (సాక్ష్యం న్యూస్):**
కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్దిదారులు 42 మందికి ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణి చేశారు. ప్రభుత్వ పథకాలు



అర్హులైన పేదవాళ్లందరికి అందుతాయని, ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు ఇలా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వం పై , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

## వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కుడా చైర్మన్

వరంగల్ మే24 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లు ఎంజీఎం సూపరింటెండెంట్ తో కలిసి ఆస్పత్రిలోని పలు విభాగాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై



కార్యనిర్వహణాధికారితో చర్చించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన వైద్యం అందించాలని తెలిపారు. కాలం చెల్లుతున్న వైద్య పరికరాల స్థానంలో కొత్త పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలతో పాటు ఫార్మసీ విభాగంలో ఉన్న మందుల వివరాలను పరిశీలించారు. వివిధ వ్యాధులకు ఆసుపత్రిలో తీసుకుంటున్నటువంటి చర్యల అడిగి తెలుసుకున్నారు. వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తూ చర్యలు తీసుకుంటుందని, అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందాలని డాక్టర్లకు, వైద్య సిబ్బందిని ఆదేశించారు.
అనతరం ఆకస్మిక తనిఖీలో భాగంగా రోజువారి ఓపి వివరాలు, అందుబాటు లో గల మందుల వివరాలు, 108వాహనం ద్వారా అందించే సేవలు, చిన్నపిల్లల వార్డును, క్యాంటీన్, అత్య వసర సమయాలలో అందించే వైద్య సదుపాయాల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించడంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రోజు వారి ఓపి రిజిస్టర్ ను పరిశీలించి పేషంట్లకు సంబంధించిన సమగ్ర వివరాలను, వారి ఆరోగ్య సమస్యలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. డాక్టర్లు పేషెంట్ల యొక్క ఆరోగ్య సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నమ్మకం మరింత పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాధ్యతా యుతంగాపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ శాంతినగర్ ఎత్తి పోతల పథకం పనులు వెంటనే పూర్తిచేయాలి

### రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





కోదాడ మే 24(సాక్ష్యం)
రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 54 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని, 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు.ఎంత పెద్ద వరద ఉదృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు,కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్ర కరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు,అలాగే మున్నేరు నీరు ని పాలేరు కి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు. శాంతి నగర్ లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు.రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని,ఎత్తి పోతల పథకానికి,చెక్ డ్యామ్ కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్డీవో సూర్యనారాయణ,లిఫ్ట్ ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ హిమబిందు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా,గునుకుల గోపాల్ రెడ్డి పేరు,బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,దేగ కొండయ్య,గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి,రాఘవరెడ్డి,వెంపటి వెంకటేశ్వరరావు,కిరణ్ రెడ్డి,బద్దం కృష్ణారెడ్డి,గింజుపల్లి రఘు,నాగుల మీరా,దస్తగిరి,మట్టపల్లి రామకోటయ్య మట్టపల్లి నరేష్,సంబంధిత అధికారులు,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా తగు చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 24 మే:
శనివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం అంబుజిపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న కూడా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తాసిల్దార్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల అకాల వర్షాలు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచినా కూడా వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు భరోసా కల్పించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు



వెనువెంటనే జమ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు. ఈరోజు వరకు 2 లక్షల 60. వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.30 లక్షల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట నుంచి మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా120 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లు కొనుగోలు పూర్తి చేయడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట తాసిల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కార్యక్రమం ద్వారా టెన్త్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రేరణ

### వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో





విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం జిల్లావ్యాప్తంగా గీసుగొండ, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో విద్యార్థులకు అధికారులు, నిపుణుల చేత ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సాహపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని,వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశమని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని, భవిష్యత్తును నిర్ణయించదని, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారే అని, విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి కసితో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో 11 మండలాల మండల ప్రత్యేక అధికారులు డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్, మండల విద్య శాఖ ఆధికారులు ,ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కి మండలకాంగ్రెస్ నాయకులకు శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత!

**సాక్ష్యం న్యూస్,శివంపేట:**
ర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి శివంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి , మండల





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా ను వారి నివాసములో, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ , ట్రస్టు సభ్యులు మారెళ్ళ మోహన్ రావు శ్రీ గురు పీఠం లో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట, ఆది వృక్షాల పంచవటి, మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5 న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమమునకు రావలసిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి , శివంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ :వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం స్కిల్ స్టాక్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో




గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు.
ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జేడీ సత్యనారాయణ రెడ్డి హన్మకొండ డీఈఓ వాసంతి, ఎసిపి సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు**

నర్సంపేట మే24 (సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట శివారు నెక్కొండ రోడ్డు లో గల గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గత ఐదు



సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 601/1/1 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను సోమవారం తెల్లవారు జామున సుమారు 3.30 నిమిషాలకు కాకతీయ నగర్ గ్రామానికి చెందిన భూస్వామి భైరబోయిన వెంకటయ్య , విజయ్, రాంప్రసాద్, బాలకిషన్ గుర్తు తెలియని మరో నలుగురు వ్యక్తులు మహేంద్ర టి యు 300 నెంబరు గల కారు లో గుడిసె వాసుల మీద దాడి చేయడానికి మారణాయుధాలతో వచ్చారన్నారు. వారిని గుడిసెలో నివాసం ఉంటున్న ఒక మహిళా చూసి గట్టిగ అరవగా గుడిసెలో నివాసం ఉంటున్నవారు అందరూ లేసేవరికి గుడిసెలు ఎలా ఖాళీ చెయ్యరో మీ సంగతి చూస్తా అంటూ అక్కడినుండి కారులో పారిపోవడం జరిగింది అన్నారు. గతంలో ఒకసారి మారణ ఆయుధాలతో దాడి చేసి గుడిసెలను కాలబెట్టిన ఘటనలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు ఉన్న వారిలో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా మాకు రక్షణ కల్పించి అర్ధరాత్రి మా పై దాడికి ప్రయత్నం చేసిన వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి మే.24 (సాక్ష్యం న్యూస్):**
ఈ నెల 25 ఆదివారం జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జి.పి.ఓ పరిక్ష ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి







ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర లోని నోటీస్ బోర్డులో సీటింగ్ అమరికను పరిశీలించారు. ఈ సీటింగ్ అమరిక, తరగతి గదిలోని సీటింగ్ ఒకేలా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా చూడాలన్నారు. పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, స్థానిక ఎం.ఆర్.ఓ చంద్ర రాజేశ్వర్, పట్టణ సి.ఐ పి.దేవేందర్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, ఈ.డి.యం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

వరంగల్ మే24 (సాక్ష్యం న్యూస్ ) :
ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్ధ ప్రయోజనాల కోసం ఎం సి పి ఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.
వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది.
ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ , ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందన్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రిత్యా ఎంసిపిఐ నుండి ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు.
దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు.
ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలసి రావాలని కోరారు.
లేకపోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా



ఫోటో వాడకుండా ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు, ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్రమానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గద్దం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతోపాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకొడిగా సాగుతున్న ధాన్యం ఎగుమతులు

### మిల్లర్ల వద్ద బారులు తీరిన వాహనాలు

ఖానాపురం మే24
( సాక్ష్యం న్యూస్ ) :
ప్రభుత్వ అసమర్ధత, అధికారుల పూర్తి వైఫల్యంతో ఖానాపురం మండలంలో ధాన్యం ఎగుమతులు మందకొడిగా సాగుతున్నాయని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఖానాపురం మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షాలకు మండలంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం బస్తాలను, ధాన్యం రాశులను బీఆర్ఎస్ నాయకుల బృందం పరిశీలించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ ముందస్తు వర్షాలు ఉన్నాయని సూచనలు చేసినప్పటికీ అధికారుల, స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లే ఖానాపురం మండలంలో ధాన్యం పూర్తిగా తడిసి రైతులు ఇబ్బందుల్లో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.
కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యం చేరి 20 రోజులు కావస్తున్న పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపం తోటే మ్యాచర్ వచ్చిన వడ్లకు సైతం గన్ని సంచులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల



పట్టింపు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం వర్షానికి తడిసి మొలకెత్తాయని వాటిని బేషరతుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నుండి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నట్లు ఉత్తర్వులు తీసుకువచ్చినట్లు చెబుతున్న మిల్లర్ల వద్ద లారీలు బారులు తీసాయన్నారు. తడిసిన ఒక్క ధాన్యం గింజను సైతం కొనుగోలు చేయించలేని అసమర్థపు నాయకులు ఉండడం మన దురదృష్టకరమని అన్నారు. అకాల వర్షాలకు 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొన్ని చెరువులను తలపిస్తుంటే, తడిసి ముద్దయి మొలకెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ వర్షాలతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం ఏలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే మద్దతు ధర పెట్టి కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనసిస్తుందని సంతోషపడితే మిల్లర్లతో కుమ్మక్కైన కాంగ్రెస్ నాయకులు కట్టింగ్ పేరుతో బోనస్ ను మించి వసూలు చేస్తున్నారని రైతులు పూర్తిగా మునుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను పూర్తిగా ముంచే సంస్కృతి కాంగ్రెస్ పార్టీతోనే వస్తుందని అన్నారు. సన్నధాన్యాన్ని క్వింటాకు 10 కేజీలు చొప్పున కటింగ్ చేసుకున్న కూడా మిల్లర్లు కొర్రీలు పెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహించడం ఎంతవరకు సమంజసం అని రైతులు బీఆర్ఎస్ బృందం ముందు వాపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద మ్యాచర్ వచ్చిన వడ్లను మిల్లర్లకు తరలిస్తే వారు తేమ,తాలు పేరుతో తిరిగి రైతుల ఇండ్లకు తరలిస్తున్నారని ఇట్టి విషయం అధికారులకు తెలవడం లేదా అని ప్రశ్నించారు.
వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ చెబుతున్నా నేపథ్యంలో వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేసి మిల్లర్ల వద్ద దిగుమతులు అయ్యేలా చర్యలు తీసుకొని రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కూడ అధికారుల దగ్గరుండి మిల్లర్ వద్ద దిగుమతులు అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మనబోతుల గడ్డ మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య సొసైటీ డైరెక్టర్ అబోతు అశోక్ మండల నాయకుడు వల్లెపు శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజావత్ బాలు నాయక్ పెద్ద ఎత్తున రైతులు, మహిళ రైతులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో జరిగిన రేవంత్ రెడ్డి మీటింగ్ అట్టర్ ఫ్లాప్: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మే 24**
**( సాక్ష్యం న్యూస్ ):**
నారాయణఖేడ్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ. జహీరాబాద్ నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర మంత్రి హాజరై అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించడం జరిగింది కానీ అవి అన్ని కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినది కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కొత్తగా సంగారెడ్డి జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకురాకుండా వారి డబ్బా కొట్టుకోవడానికి మాత్రమే వచ్చారన్నారు ముఖ్యంగా మహిళలకు 2500 ఇవ్వలేదు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా ఉన్న ఒక లక్ష రూపాయల కఠినంగా ఒక తులం బంగారం ఇవ్వలేదు పెన్షన్ దారులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4 000 వేలు ఇస్తామని ఇవ్వలేదు వికలాంగులకు 6000 ఇస్తామని ఇవ్వలేదు ఎలాంటి కొత్త పనులు ప్రారంభించకుండా పాత నిధులకు తోటే నిర్మించినటువంటి వాటిని ప్రారంభించి మేము అని ప్రగల్బాలు చెప్పుకొస్తున్నారు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఎలాంటి నిధులు కూడా ఇవ్వడానికి ముఖ్యమంత్రి శుభకంగా లేరు అనేది ఆ సభాముఖంగా తెలుస్తుంది ఎందుకంటే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అడిగిన నిధులకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ ప్రయత్నం చేస్తాము అని తెలిపినారు కానీ నిధులు మంజూరు చేస్తానని ఎలాంటి హామీ ఇవ్వలేని ముఖ్యమంత్రి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఇక్కడున్న ఎమ్మెల్యే, ఎంపీ మరి ఇంకేంటి ఇంకా ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తారు ప్రజలు గమనించాలన్నారు ముఖ్యంగా ముఖ్యమంత్రి కనీసం స్టేజి మీద మాట్లాడ్డానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మాకు ముఖ్యమంత్రికి మంచి సన్నిహితమని మాయమాటలు చెప్పి ప్రజలను



మోసం చేస్తున్నారు కానీ నారాయణఖేడ్ నియోజకవర్గానికి కానీ నారాయణఖేడ్ మున్సిపాలిటీ గాని ఎలాంటి అభివృద్ధి నిధులు తెచ్చిన పాపానా పోలేదు ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలని సిర్గాపూర్ వాసర్ దగ్గర శంకుస్థాపన చేసినప్పటికీ ఎలాంటి నిధులు మంజూరు కాలేదు పనులు ప్రారంభం కాలేదు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నవోదయ పాఠశాలను జిల్లాకు మంజూరు చేయగా ఎంపీ చేతగానితనంతో ఆందోళ నియోజకవర్గానికి నవోదయ పోవడం చాలా బాధాకరమన్నారు నిండు సభలో అందరికీ మాట్లాడడానికి సమయం ఇచ్చే ముఖ్యమంత్రి నారాయణఖేడ్ ఎమ్మెల్యే కు అవకాశం ఇవ్వలేదంటే వారికి అక్కడ ఎలాంటి స్థానం ఉందో అర్థం చేసుకోవాలన్నారు బసవేశ్వర సంగమేశ్వర లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే చేసిన పనులు తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు..
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, నాయకులు లక్ష్మణ్ నాయక్, ఉబేద్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ నాగేశ్వరావు పోగ్రాం ఆఫీసర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మే 24 (సాక్ష్యం న్యూస్)
వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ నాగేశ్వరావు పోగ్రాం ఆఫీసర్ తెలిపారు. ఈ రోజు మరిపెడ ఆరోగ్య కేంద్రాన్ని పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మినారాయణ తో పాటు తనిఖీ



చేయడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న లచ్య తండ లో జరుగుతున్న సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని పరిశీలించారు. డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు అదేవిదంగా దోమల నిర్మూలన మరియు సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు సలహాలను సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు దోమల వల్ల మలేరియా, చికెన్ గునియా,




డెంగ్యూ, ఫైలేరియా, వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి ఆంటీ లారెల్ నీటి తొట్లలో టైర్లు. కూలర్లు, ప్లాస్టిక్ కంటెయినర్లు నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా సీజనల్ రోగాలపై అప్రమత్తంగాఉండి, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపెర్వైసోర్ మంగమ్మ, ఏ ఎన్ ఎం ఎస్ పద్మ, రాములమ్మ , ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## కృత్రిమ అవయవాలతో ఆత్మస్థైర్యం

### ఆత్మవిశ్వాసంతో ముందుడగు వేసే శక్తి
### ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

విజయవాడ,మే24సాక్ష్యం): ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అంతేగాకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే శక్తి చేకూరుతుందని అన్నారు.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మిశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఎన్‌టీ-ఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా. బసవేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే మెరుగైన ఫలితాలు

### భూసారం నిలుస్తుందన్న అధికారులు

విజయనగరం,మే24సాక్ష్యం): రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం

### విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం

విజయవాడ,మే24సాక్ష్యం): విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు- ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు ... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అప్పల బాధతో యువరైతు ఆత్మహత్య

బాపట్ల,మే24సాక్ష్యం): అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనాకు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా కనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లి, జూటు-, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు- భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండించిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

## ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

### లారీ,కారు ఢీకొని నలుగురు మృతి

కడప,మే24సాక్ష్యం): కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు




వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు ఎ ీ ్ ం ల ం ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్దంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

**వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం**

**అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి**

**175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు**

**డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్,ఎఐ టెక్నాలజీలను వినియోగం**

**నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్**




న్యూఢిల్లీ,మే24సాక్ష్యం): ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్,ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన గవర్నర్‌లు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజెంటేషన్‌లో ఏపీ సీఎం ప్రస్తావించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు- ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ- ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు- సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

### గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
### సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

అమరావతి,మే24సాక్ష్యం): తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.



# పల్నాడు జిల్లాలో మరోమారు హత్యలు

**ఇద్దరు టిడిపి కార్యకర్తల దారుణ హత్య**

**హంతకులు కూడా టిడిపి వారేనని గుర్తింపు**

**ఆధిపత్య పోరుతోనే హత్యలు జరిగాయన్న అనుమానం**

**హత్యలతో ఉద్రిక్తంగా పల్నాడు ప్రాంతం**

**ఘటనా స్థలిని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు**



పల్నాడు,మే24సాక్ష్యం): మాచర్ల నియోజకవర్గంలో శనివారం జంట హత్యలు కలకలం రేపాయి. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ వర్గీయులు దారుణ హత్యకు గురయ్యారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని కారుతో ప్రత్యర్థులు ఢీకొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో ప్రత్యర్థులు నరికి చంపారు. మృతులు గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులుగా గుర్తించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. రాజకీయ కక్షలే ఈ హత్యలకు దారితీసినట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత జగన్ ప్రభుత్వంలో తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నరికి చంపిన విషయం తెలిసిందే. తాజాగా అదే గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ వర్గీయులు హత్యకు గురయ్యారు. ఈ విషయం తెలియడంతో జిల్లా ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఈ దారుణ ఘటన మాచర్ల నియోజకవర్గంతో పాటు- ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా నేతలు టీడీపీ హై కమాండ్‌కు తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉ ంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి ఘటనలు చోటు- చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఘటన జరిగిన స్థలానికి దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఘోరమైన ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, కోటేశ్వరరావులు వివాహానికి వెళ్లి బైకుపై తిరిగి గ్రామానికి వస్తుండగా బోదిలవీడు సమీపంలో కారుతో గుద్దించి హత్య చేశారు. హత్యకు ఉ పయోగించిన వాహనం కూడా టీడీపీకి చెందిన తోట వెంకట్రామయ్యది అని తేలింది. కొంతకాలంగా వెంకట్రామయ్య, జవిశెట్టి వెంకటేశ్వర్లు వర్గాల మధ్య ఆధిపత్యపోరు నడుస్తుంది. ఈ నేపథ్యంలోనే పక్కా పథకం ప్రకారం హత్యకు పాల్పడ్డారని చెబుతున్నారు. కారుతో గుద్దించి కిందపడిన వెంటనే వెంకట్రామయ్య రాయితో దాడి చేసి హత్య చేశాడని చెబుతున్నాడు. హత్య అనంతరం కారు వదిలిపెట్టి పరారయ్యాడంటున్నారు. మరోవైపు సంఘటనాస్థలాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. హత్యకు గురైన వ్యక్తులు, హత్య చేసిన వ్యక్తులు ఇద్దరూ టీడీపీకి చెందినవారేనని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకి సన్మానం





**చిట్యాల మే 24 (సాక్ష్యం న్యూస్)** లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను చిట్యాల పట్టణంలోని జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందిస్తు, ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలుకొనసాగుతాయని ఉపాధ్యాయులు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి సహకారం అందించిన ఉపాధ్యక్షులు పాటి మాధవ రెడ్డి, డైరెక్టర్ లు కంభంపాటి సతీష్,మునుగోటి స్వామి,కార్యదర్శి నర్సింహా గౌడ్ రేగులగడ్డ లకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎల్ ఎన్. కరుణాకర్ గౌడ్ పంతంగి, లక్ష్మయ్య పొన్నం, భాస్కర్ రెడ్డి వరకాంతం, భాస్కర్ గౌడ్ గంగపురం, రంగా వెంకన్న, మేడిశెట్టి శ్రవణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో స్టేట్ 3వ ర్యాంకుతో జయ ప్రభంజనం



**కోదాడ మే 24 (సాక్ష్యం)** పాలిసెట్ లో స్టేట్ మూడో ర్యాంకుతో జయ ప్రభంజనం సృష్టించింది అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పరీక్ష యందు జయ స్కూల్ కోదాడకు చెందిన ఎస్కె ఇఫ్రా తస్నీమ్ రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకు సాధించిన విద్యార్థిని ని పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు , హెచ్ ఎమ్ చిలువేరు వేణు అభినందించారు. పాఠశాల స్థాయిలో జరిగే అత్యుత్తమ ఫౌండేషన్ విద్య ద్వారా అన్ని పోటీ పరీక్షలలో విజయం సాధించగలు గుతున్నారని కరస్పాండెంట్ తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్దిదారులను గుర్తించడంలో పారదర్శంగా వ్యవహరించాలి



**మల్కాజిగిరి మే 24 (సాక్ష్యం న్యూస్)** రాజీవ్ యువ వికాస్ పథకంలో సబ్సిడీ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న మౌలాలి డివిజన్ కు చెందిన యువతీయువకులతో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయం లో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లిఖార్జున్ ను కలిసిన బి. ఆర్. ఎస్. పార్టీ మాజీ గ్రేటర్ కార్యదర్శి అమీనుద్దీన్. ఈ సందర్భంగా అమీనుద్దీన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్దిదారులను గుర్తించడంలో పారదర్శకంగా వ్యవహారించాలని, ముఖ్యంగా అధికశాతం దిగువ మధ్యతరగతి వారు నివసించే మౌలాలి డివిజన్ నుండి అన్ని వర్గాల యువకులు ఈ పథకం ధరఖాస్తూ చేసుకున్నారని, లబ్దిదారులను గుర్తించే క్రమంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు తమ విధులను నిర్వహించాలని, అర్హులైన యువకులకు బ్యాంకర్స్ లోన్ ఇచ్చేందుకు స్థానిక అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, ఆది నారాయణ, ఉష్మశ్రీ, శైలందర్, జానకిరామ్, సంతోష్ గుప్తా, కాశీ యాదవ్, రాజు ముదిరాజ్, దినేష్, గణేష్, అజర్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరస్థుల ఉచ్చులో పడవద్దు

– సిఐ రాజ్ కుమార్ గౌడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 24 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రములో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదురోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా సైబర్ క్రైమ్ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితా దేవి అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్.రాజ్ కుమార్ గౌడ్ హాజరై ఉపాధ్యాయులు ఎవరు కూడా సైబర్ నేరస్థుల ఉచ్చులోపడొద్దని అన్నారు. సైబర్ నేరస్థుల వలలో చిక్కుకొని డబ్బులు నష్టపోవద్దని, ఆన్లైన్ బెట్టింగ్ లతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. మార్కెట్లలో విరివిగా వాడుతున్న సోషల్ మీడియా లో పై అవగాహన కల్పించారు. యాప్ లను అవసరం మేరకే వాడాలని దుర్వినియోగం చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్ కుమార్, అంజమ్మ, లింగాల మహేష్ గౌడ్, దోమల లింగయ్య, యాదగిరి, వెంకన్న, శ్రీను, మంగూ, మంగీలాల్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి

అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలింపు
వంశీ ఆరోగ్యంపై మాజీమంత్రి పేర్ని నాని ఆరా

**విజయవాడ,మే24సాక్ష్యం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రెండు రోజుల కస్టడీ పూర్తి అయ్యింది.. రెండు రోజుల పాటు నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీని కంకిపాడు పోలీసులు ప్రశ్నించారు.. నకిలీ పట్టాల వ్యవహారంపై వంశీ నుంచి వివరాలు సేకరించారు.. అయితే, రాత్రి కంకిపాడు పోలీస్ స్టేషన్‌లోనే ఉన్న వల్లభనేని వంశీ అస్వస్థతకు గురికావడం.. ఆస్పత్రికి తరలించడం.. ఆ తర్వాత మళ్లీ పీఎస్‌కు తీసుకొచ్చి ప్రశ్నించడం జరగగా.. మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇక, రెండు రోజుల కస్టడీ కూడా పూర్తి కావడంతో.. కంకిపాడు పోలీస్ స్టేషన్ నుంచి వంశీని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కంకిపాడు పోలీసులు.. వల్లభనేని వంశీకి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత తిరిగి విజయవాడ సబ్ జైలుకు తరలించనున్నారు. అయితే గత రాత్రి కంకిపాడు పీఎస్‌లో వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కంకిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న వంశీ సతీమణి పంకజశ్రీ కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి పేర్ని నాని సైతం ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో వంశీకి చికిత్స అందించారు.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కంకిపాడు పోలీస్ కస్టడీ లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వంశీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఎరుగైన వైద్యం కోసం వంశీని ఎయిమ్స్ కి తరలించాలని పేర్ని నాని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, కంకిపాడు ఆస్పత్రి నుంచి పీఎస్‌కు తరలించి.. ఇక, రెండు రోజుల కస్టడీ ముగియడంతో.. విజయవాడ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి



**కోదాడ మే 24 (సాక్ష్యం)** ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యకు తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జమలాపురం రామకృష్ణ శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రమోషన్స్ కలిపించాలి అని, కారుణ్య నియామకాలు చేపట్టాలి అని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,%ాజు%, కంప్యూటర్ అపోరేటర్సని కాంటాక్ట్ పద్ధతి కిందకి తీసుకోని రావాలి అని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రమేష్, సాయిలు, లింగం, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ పాల్గొన్నారు

## తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేము

వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు





**కోదాడ మే 24 (సాక్ష్యం)** తల్లి ,దండ్రి, గురువు, దైవం..జన్మ నిచ్చి, విద్యాబుద్దులు,మానవతా విలువలు నేర్పించి, మనిషి గా తీర్చిదిద్ది, ప్రేమ తత్వాన్ని పెంపొందించి,సమాజంలో ఒక గుర్తింపు రావటానికి కారణమైన తన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేమని , తల్లి దండ్రులు సేకు వెంకటేశ్వర్లు(81),వెంకట నాగ వరలక్ష్మి (77) లకు శతకోటి పాదాభి వందనాలు అని అన్నారు.ఇలాంటి తల్లి దండ్రులకు కుమారునిగా పుట్టే మహద్భాగ్యాన్ని కలిగించిన ఆ భగవంతునికి సదా ఋణపడి ఉంటాను అని, జన్మ జన్మలకు వారే తనకు తల్లి దండ్రులు గా ఉండాలని కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు కోరారు. తల్లిదండ్రులకు 64 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు,బిస్కట్లు,చాక్లెట్స్ అందజేశారు.

## సిబ్బందికి డ్రైఫ్రూట్స్ పంపిణీ

సేకు శ్రీనివాసరావు



**కోదాడ మే 24 (సాక్ష్యం)** హైదరాబాదులో నివసిస్తున్న సేకు మురళీకృష్ణ (ఏజిఎం, బిఎస్ఎన్ఎల్ ) లక్ష్మి సునంద దంపతుల 30 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కోదాడ లోని శ్రీ లక్ష్మీ వాసు సూపర్ మార్కెట్లో పనిచేస్తున్న సిబ్బంది కి మురళీకృష్ణ దంపతుల సహకారంతో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు శనివారం డ్రై ఫ్రూట్స్ అందజేశారు. సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవ సందర్భంగా డ్రై ఫ్రూట్స్ అందజేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో షాప్ సిబ్బంది కుమారి,లీల,నాగమణి, రేష్మా ,చిన్నారి హజ్రా లు పాల్గొన్నారు.

అల్వాల్ డివిజన్ ఇందిరానగర్‌లో

## నాలా పండ్లను పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ మే 24 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ డివిజన్ ఇందిరానగర్ లో జరుగుతున్న నాలా దగ్గర కొనసాగుతున్న పనులను ఏ.ఈ. అరుణ్ తో కలిసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం సాఫీగా సాగడానికి సిల్ట్ అడ్డంకులను పూర్తిగా తొలగించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, నగిరి, సాజిద్, వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు

– ఎన్ శంకర్ మండల విద్యాధికారి







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు గత 5రోజులుగా సెయింట్ ఆంథోని పాఠశాలలో శిక్షణా నిర్వహించడం జరిగిందని, శిక్షణా ముగింపు కార్యక్రమంలో టీచర్స్ మాట్లాడుతూఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూఎన్నో నూతన అంశాలు నేర్చుకున్నామని నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి పాఠశాలలో గుణాత్మక నిర్మాణాత్మక విద్యను విద్యార్థులకు అందించేందుకు నిరంతరం చేస్తామని తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు యూసుఫ్, మల్లేశం,అబ్దుల్ కలాం సురేష్ ప్రవీణ్ కుమార్ మహేష్,టీచర్స్ మరియు సిఆర్పీలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ రాజీవ్ యువ వికాస్ పథకాలను త్వరలో అమలు చేయండి

– ఖేడ్ ఎమ్మెల్యే పట్లోలా సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ మే 25( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలోని లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలని నారాయణఖే నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ అర్హులైన బహు నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియ ను తొందరగా పూర్తి చేసి ప్రోసిడింగ్ పత్రాలను అందివ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద నిరుద్యోగ యువకుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎంపిక ప్రక్రియను లబ్ధిదారులకు పథకాలను అందివ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నగల్ గిద్ద మండల ఎంపీడీవో మహేష్ కులకర్ణి, మనుర్ మండల ఇంచార్జీ ఎంపీడీవో హైమద్ హుస్సేన్ ,కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు, సిర్గాపూర్ ఎంపీడీవో మల్సూర్ నాయక్,కంగ్టి ఎంపీడీవో సత్యయ్య, నిజాంపేట్ మండల ఎంపీడీవో సంగ్రామ్ శంకరంపేట్ మండల సూపరింటెండెంట్ ,తదితర అధికారులు పాల్గొన్నారు

## భ్రూణ హత్యలు నివారించాలి

– జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే.24 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి. సి. పి.ఎన్.డి.టి ఆక్ట్ ల పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని,ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం
హోం మంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం,మే24సాక్ష్యం): భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన మోడీ


ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెర
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

గుంటూరు,మే24సాక్ష్యం):నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ సంస్థలను కార్పొరేట్ రంగాలకు ధారాదత్తం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర స్థాయి పాటలు, కళారుపాలా శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు భావాజాలను అంతం చేయాలని చూస్తున్నారని చెప్పారు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజా సమస్యలను ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. విదేశాలలో ఉన్న 70 లక్షల కోట్లు ఎన్నికలలో గెలవగానే భారత్ కు తెప్పిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ప్రజా సమస్యలు తీర్చకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని రామకృష్ణ ఆరోపించారు. పహాల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు చనిపోవడం బాధాకరమన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడి మోడీ యుద్ధాన్ని ఆపేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక నరహంతక పరిపాలన చేస్తుందని విమర్శించారు. విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం అవుతామని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్





గద్వాల మే24సాక్ష్యం):గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ,జిల్లాలో గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని సిసిఎల్ఏ సెక్రటరీకి కలెక్టర్ వివరించారు.జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించడం జరిగిందని,ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లాలో 81మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని,వీరికి జోగులాంబ గద్వాల పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్ష ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం1.30 గంట వరకు కొనసాగుతుందని తెలిపారు.గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని,కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని,నియమ నిబంధనలు తు.చ.తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఏ ఓ నరేందర్,తహసిల్దార్ మల్లికార్జున్,పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్,ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వైఖరితో సమాఖ్య వ్యవస్థకు నష్టం: సిపిఎం నాయకులు శ్రీరామ్ నాయక్




(గద్వాల డివిజన్):మే24సాక్ష్యం): బిజెపి వైఖరితో దేశంలో సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర నష్టం జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్ యంవి రమణ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.పరం జ్యోతి సభాద్యాక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాజ్యాంగ మౌలిక లక్షణమైన కేంద్ర రాష్ట్ర ల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు దేశం మొత్తానికి ఒక్క దక్షిణ భారత దేశం మాత్రమే 60 శాతం పన్నుల రూపంలో ఆదాయాన్ని అందిస్తున్నదని,కేంద్ర ప్రభుత్వం మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు 20 శాతానికి మించి ఆదాయాన్ని తిరిగి ఇవ్వడం లేదని విమర్శించారు.సంపదని సృష్టించేది ఒకరితే ప్రతి ఫలాలు మాత్రం ఇతరులు అనుభవిస్తున్నారని విమర్శించారు.ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో చట్ట సభలు ఆమోదించిన చట్టాలు బిల్లులు సైతం గవర్నర్ వ్యవస్థ ద్వారా అడ్డుకుంటున్నారని,నిధుల కేటాయింపులో కూడా వివక్ష చూపుతున్నారని విమర్శించారు.దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆకలి దారిద్ర్యం నిరుద్యోగం ఆర్థికమాంద్యం నుండి తప్పించుకోవడానికి బిజెపి తన విద్వేష,విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి గురించి అంచనా వేయకుండానే ప్రజలకు హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ,జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోవడం వల్ల అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాల వల్ల జిల్లాలో నష్టపోయిన పశు పోషకుల రైతుల కుటుంబాలను అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు,జి.రాజు,మద్దిలేటి,ఉప్పేర్, నరసింహ,నర్మద,ఈదన్న,తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి

# దేవాలయంలో భక్తుల సందడి





మల్దకల్ మే24సాక్ష్యం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈఓ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ గ్రామానికి చెందిన గద్వాల టీచర్ సాయన్న,కవిత దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన

# అబ్ధిదారుల జాబితా వెంటనే అందజేయాలి

– జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల మే24సాక్ష్య ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి, పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని అన్నారు.పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి,సంబంధిత ఎ.ఈ.లు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. ఎ.ఈ లు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులు నిర్మాణం పనులను ప్రారంభించుకొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో,ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున,అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు.లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని,అలాగే సెక్టార్ వారీగా నాన్ లింకేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సోమవారంలోపు లబ్ధిదారుల బ్యాంక్ వివరాల నిర్ధారణను పూర్తి చేసి,తుది జాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. అధికారులు, బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పని చేసి,నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఎల్డీయం శ్రీనివాస రావు,పి.డి హౌసింగ్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

– నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్








నాగర్ కర్నూల్ మే24సాక్ష్యం) సీసీఎల్ఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి సీసీఎల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసామని సిసిఎల్ఏ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారికి కేటాయించిన విధులకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూస్తామన్నారు. జిల్లాలో 118 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నాగర్ కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తామని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిసదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, పర్యవేక్షణ అధికారి రవికుమార్ చీఫ్ సూపర్డెంట్ సత్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






మహబూబ్ నగర్ బ్యూరో (మే24సాక్ష్యం) మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణం లోని నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఉన్న మెప్మా భవనంలో ఆర్పీ లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గం లో ఉన్న మహిళా సంఘాల ఆర్పీ లకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భావించి వారికి మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కటి ఇప్పుడు కంప్యూటరీకరణ చేయిస్తున్నారని, కొన్ని రాష్ట్రాల్లో మహిళా సంఘాల వివరాలు కంప్యూటరీకరణ చేస్తున్నారని, భవిష్యత్తు లో మన దగ్గర ఆ అవకాశం వస్తే ఆర్పీలు వెనుకబడే అవకాశం ఉంటుందని, అప్పుడు నేర్చుకొని మహిళా సంఘాల డేటాను క్రోడీకరించి , కంప్యూటర్ లో నిక్షిప్తం చేయాల్సి వస్తే ఆర్పీలు ఇబ్బందులు పడుతారని అందుకే ముందుచూపుతో ఆర్పీలకు కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తున్నామని, వారు ఈ శిక్షణ పూర్తి చేసుకుంటే మహిళా సంఘాల పద్దులు, వారి వివరాలు, మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న అప్పు వివరాలు, చెల్లింపులు తదితర సమాచారం ఒకేఒక్క క్లిక్ తో ఒకే చోట తెలుసుకునే అవకాశం ఉంటుందని, కంప్యూటరీకరణ వలన ఎలాంటి అవకతవకలు చోటు లేకుండా పూర్తి పారదర్శకంగా మహిళా సంఘాల కార్యకలాపాలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ఆర్పీలు ఉపయోగించుకుని. కంప్యూటర్ పైన పూర్తిగా పట్టు సాధించి మహిళలు దేనిలోను తక్కువ కాదు అని ప్రపంచానికి చాటిలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి.టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్. అజ్మత్ అలి. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు పర్యవేక్షకులు గుండా మనోహర్. నాయకులు రామచంద్రయ్య, లీడర్ రఘు జహీర్. ప్రవీణ్ కుమార్. అక్బర్. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ నియామకం

## ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టు ప్రకటన

భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్షదీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దూల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. %ఖూా% 2025లో గుజరాత్ టైటాన్స్ తరఫున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు. 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున ఆడుతున్నప్పుడు అతను 863 పరుగులు చేశాడు. అందుకే ఇప్పుడు సెలెక్టర్లు అతనికి చాలా కాలం తర్వాత అవకాశం ఇచ్చారు. ఇంగ్లండ్లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ వంటి ఫాస్ట్ బౌలర్లు కూడా బుమ్రాకు మద్దతుగా ఉంటారు. స్పిన్ బౌలింగ్ బాధ్యత కుల్దీప్ యాదవ్, జడేజా భుజాలపై ఉంటుంది. భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ మొదటి టెస్ట్ మ్యాచ్ లీడ్స్‌లో జరగనుండటం గమనించదగ్గ విషయం. దీనితో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రం ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ లార్డ్స్‌లో నాల్గవ టెస్ట్ మాంచెస్టర్‌లో జరుగుతుంది. టెస్ట్ సిరీస్‌లోని చివరి 5వ మ్యాచ్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. కాగా 2020లో ఆస్ట్రేలియాపై గిల్ టెస్టు క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చాడు. టెస్టుల్లోనూ గిల్ ఓపెనర్‌గానే ప్రస్థానం ప్రారంభించాడు. వచ్చీ



రావడంతోనే ఓపెనర్‌గా బరిలోకి దిగిన గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 45, 35లి స్కోర్లు నమోదు చేశాడు. అలా ఓపెనింగ్ స్థానాన్ని పరిమితం చేసుకున్న గిల్, ఇంటాబయట అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 32 టెస్టులకుగానూ గిల్ 59 ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్‌కు దిగాడు. 35 యావరేజ్‌తో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 128 టెస్టుల్లో గిల్‌కు అత్యధిక స్కోర్‌గా ఉంది. ఇందులో ఆసియాలో 1177 పరుగులు చేశాడు. ఇటీవల కాలంలో టీమ్ఇండియాకు అతి తక్కువ వయసులోనే కెప్టెన్‌గా ఎంపికైన ప్లేయర్‌గా గిల్ రికార్డ్ కొట్టాడు. ఇక ఇదివరకు వన్డే, టీ20 ఫార్మాట్‌లలో టీమ్ఇండియాకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమ్ఇండియా జట్టులో కెప్టెన్ రోహిత్‌కు శుభ్‌మనే డిప్యూటీగా వ్యవహరించాడు. అటు ఐపీఎల్‌లోనూ గిల్ కెప్టెన్‌గా తనదైన మార్క్ చూపిస్తున్నాడు. 2024లో తొలిసారి గుజరాత్ టైటాన్స్ పగ్గాలు అందుకున్న గిల్ ఆ సీజన్‌లో కాస్త తడబడ్డాడు. అయినప్పటికీ ప్రస్తుత సీజన్‌లో కెప్టెన్సీ, బ్యాటింగ్ రెండింట్లోనూ తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఈసారి గుజరాత్‌ను ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేర్చాడు. అటు బ్యాట్‌తోనూ అదరగొడుతున్న గిల్ 13 మ్యాచ్‌ల్లో 636 పరుగులు చేశాడు. కాగా, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్ ఎవరా అని పెద్ద చర్చే జరిగింది. తొలి నుంచి ప్రచారం జరిగినట్లుగానే సెలక్టర్లు కూడా గిల్ పేరు ఖరారు చేశారు. దీంతో రోహిత్ వారసుడిగా గిల్ కొత్త అధ్యాయం మొదలు పెట్టనున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో జట్టును నడిపించడం సవాలుతో కూడుకున్న పనే. అందులోనూ అత్యుత్తమ జట్టైన టీమ్ఇండియాకు కెప్టెన్సీ వహించడంతో గిల్‌పై భారీగానే అంచనాలు ఉన్నాయి. కెప్టెన్‌గా తొలి సిరీస్‌తోనే గిల్‌కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్ నెగ్గడం గిల్ ముందున్న అసలైన సవాల్. పైగా ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ సైకిల్ ప్రారంభం అవ్వనుండడం వల్ల టీమ్ఇండియా ఫ్యాన్స్ ఘనమైన ఆరంభం ఆశిస్తున్నారు. ఇక జట్టులో తనకంటే సీనియర్లు బుమ్రా, రాహుల్, జడేజాను ఎలా సమన్వయం చేస్తాడన్నది ఆసక్తికరం. ఐసీసీ ఈవెంట్లలో భారత్ ఇప్పటివరకు డబ్ల్యూటీసీ టైటిల్ మాత్రమే నెగ్గలేదు. ఈ టోర్నీలో రెండుసార్లు ఫైనల్‌కు చేరుకున్నా, డబ్ల్యూటీసీ టైటిల్ భారత్‌కు కలగానే మిగులుతోంది. విరాట్ కెప్టెన్సీలో 2021, రోహిత్ సారథ్యంలో 2023లో టీమ్ఇండియాకు ఫైనల్‌లో నిరాశే మిగిలింది. ఇక కొత్త కెప్టెన్ గిల్ నేతృత్వంలోనైనా భారత్ డబ్ల్యూటీసీ 'గద' అందుకోవాలని టీమ్ఇండియా ఫ్యాన్స్ అతడికి ఫ్యాన్స్ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.

**బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?**

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ సైతం అతనికి జట్టు నాయకత్వాన్ని అప్పగించింది. ఇంగ్లండ్ ను ఎదుర్కొండంపై క్లిష్టపరిస్థితుల్లో ఫాస్ట్ బౌలర్లపై కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. బుమ్రా పనిభారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. అందుకే బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా తన బౌలింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా కెప్టెన్సీ బాధ్యతను గిల్‌కు ఇచ్చారు. ఇప్పుడు అందరి దృష్టి ఇంగ్లాండ్ క్లిష్ట పరిస్థితుల్లో తన కొత్త పాత్రలో టీమ్ ఇండియాను ఎలా నడిపిస్తాడనే దానిపై ఉంటుంది.

**టీమిండియా జట్టు ఇదే:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్‌కే జురెల్, ధృవ్‌షింగ్‌టన్ జురెల్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.



## యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది

**భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్**

ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టును ప్రకటించారు. స్టార్ ఆటగాళ్లు లేకపోవడంతో యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది. కానీ కొంత మంది స్టార్ ఆటగాళ్లను కూడా ఇప్పటికీ జట్టులో చేర్చలేదు. శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, మహ్మద్ షమీలకు జట్టులో అవకాశం ఇవ్వలేదు. ఈ ఆటగాళ్లు జట్టులో లేకపోవడానికి గల కారణాన్ని భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా సమావేశంలో వివరించారు. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కోసం కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేయగా.. వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ను ఎంపిక చేశారు. అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ చాలా కాలంగా టెస్ట్ జట్టులో లేడు. 2023లో జరిదిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో మహ్మద్ షమీ తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇంగ్లాండ్ పర్యటనలో మహ్మద్ షమీకి అవకాశం రాలేదనే ప్రశ్నకు అజిత్ అగార్కర్ స్పందిస్తూ.. గత వారం మహ్మద్ షమీకి కొంత ఇబ్బంది ఎదురైందని.. ఈ క్రమంలో షమీ కొన్ని ఎంఆర్ఐలు చేయించుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. మహ్మద్ షమీ 5 టెస్టులు ఆడలేడన్నారు. షమీకి పనిభారం ఉండాల్సినంత ఎక్కువగా ఉందని తాను అనుకోనని.. బయటకు వస్తాడని వైద్యులు చెప్పారన్నారు. షమీ ఏదైనా పాత్ర పోషిస్తాడని తాము ఆశించామన్నారు. కానీ షమీ ఫిట్‌గా లేకుంటే వేచి ఉండటానికి బదులు ఫిట్‌గా ఉన్న, అందుబాటులో ఉన్న ఆటగాళ్లను ఎంచుకుంటామన్నారు.దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన శ్రేయస్ అయ్యర్‌కు కూడా జట్టులో అవకాశం దక్కలేదు. దీని గురించి అజిత్ అగార్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అవును శ్రేయస్ అయ్యర్ దేశీయ క్రికెట్‌లో బాగా రాణించాడు. కానీ ప్రస్తుతం శ్రేయస్‌కు జట్టులో చోటు లేదు." అని అన్నారు. అదే సమయంలో ఐపీఎల్‌లో గాయపడిన దేవదత్ పడిక్కల్‌కు కూడా ఈ పర్యటనలో అవకాశం రాలేదు. దేవదత్ పడిక్కల్‌కు ఆస్ట్రేలియా పర్యటనలో ఆడే అవకాశం వచ్చింది. ఈ క్రమంలో పడిక్కల్‌కు అవకాశం వస్తుందని భావించారు. కానీ ఫిట్‌నెస్ సరిగా లేకపోవడం వల్ల అతడిని తొలగించారు.



## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (o0.389) కంటే ఆర్సీబీ (o0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు.హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లి తప్ప మిగతా నిరాశపరిచారు.

## చెస్‌పై బ్యాన్ విధించిన తాలిబాన్లు

తాలిబన్ ప్రభుత్వం ఆఫ్గానిస్థాన్‌లో మరొక విచిత్రమైన నిషేధాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. అదే చదరంగంపై బ్యాన్. తాము అధికారంలోకి వచ్చాక ఇప్పటికే మహిళలు క్రీడల్లో పాల్గొనకూడదని హుకుం జారీ చేసిన తాలిబన్లు లేడీ అథ్లెట్ లు వేరే దేశాలకు వెళ్ళిపోవడానికి కారణం అయ్యారు. గత పారిస్ ఒలింపిక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను రిప్రజెంట్ చేసిన ముగ్గురు మహిళలు వేరే వేరే దేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు.ఆఫ్ఘనిస్తాన్ మహిళల క్రికెట్ టీం కూడా ఆస్ట్రేలియా లాంటి వేరే దేశాల నుంచి తమ దేశానికి ప్రాతినిధ్యం. వహిస్తున్నారు. ఇలా క్రీడల్లో మహిళలపై మొదలైన నిషేధాలు నెమ్మదిగా మొత్తం ఆటల పైనే నిషేధం దిశగా వెళ్తోంది. తాజాగా చదరంగంపై బ్యాన్ విధిస్తున్నట్టు తాలిబన్లు ప్రకటించారు. ఇది తాత్కాలికమైన నిషేధం అని చెప్తున్నప్పటికీ పరిస్థితి చూస్తుంటే చెస్ ప్రేమికులు. నిజానికి ఆఫ్ఘనిస్తాన్లో తాలిబన్లు అధికారం చేపట్టగానే ఆ దేశ జాతీయ చెస్ ఫెడరేషన్ అధికారులు సభ్యులు దేశం విడిచి వెళ్లిపోయారు. అటు ఇటుగా అధికారికంగా ఆ దేశంలో జాతీయస్థాయిలో చదరంగం ఆడే ప్రొఫెషనల్ ప్లేయర్లు 400-500 మంది ఉంటారని ఒక అంచనా. ఇప్పుడు వారంతా ఆటకు దూరమయ్యారు. చదరంగం ఆడితే తాలిబన్ల చేతల్లో కఠిన శిక్షలు ఉంటాయనే భయం వారిని పట్టి పీడిస్తోంది. చదరంగం ఆడితే దైవ ప్రార్థనల పైన ఆసక్తి పోతుంది అనేది మత చాందస తాలిబన్ల ఉద్దేశ్యం అని విశ్లేషణ ఉంది. కానీ పురుషులాడే ఇతర ఆటలకు అనుమతి ఇచ్చి చదరంగం మీద మాత్రమే ఎందుకు నిషేధం విధిస్తున్నారంటే దానికి మరికొన్ని మతపరమైన కారణాలు కనిపిస్తున్నాయి. ఒక విదేశీ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆఫ్ఘనిస్తాన్



అలా కనిపించడం లేదు.నిషేధం విధించడం తాలిబాన్లకు ఇది కొత్త కాదు. అమెరికా దాడులకు ముందు కూడా ఆఫ్ఘనిస్తాన్‌లో చదరంగం ఆడడంపై నిషేధం విధించారు. ఇప్పుడు మళ్లీ తాత్కాలిక నిషేధం అంటున్నారు. కానీ దానికి ఒక టైమ్ లిమిట్ అంటూ చెప్పకపోవడంతో ఈ నిషేధం శాశ్వతమే అని అర్థమవుతుంది అంటున్నారు ప్రభుత్వ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం చదరంగం ఆడడం 'షరియా ' చట్టానికి వ్యతిరేకం. గ్యాంబ్లింగ్ లాంటి ఆటలను షరియా చట్టం ఒప్పుకోదు కాబట్టి చదరంగాన్ని నిషేధిస్తున్నట్టు తాలిబన్లు చెప్పుకుంటున్నారు. కానీ అసలు కారణం అది కాదని అభ్యుదయ వాదులు చెబుతున్నారు. నాలెడ్జ్, డెవలప్మెంట్, లాజిక్ ఇలాంటి విషయాల్లో పురోగతిని తాలిబన్లు సహించరు. ఇప్పటికీ మధ్యయుగాలనాటి చాందసాన్నే వాళ్లు ప్రమోట్ చేస్తూ ఉంటారు. అందుకే ప్రజల్లో ఆలోచనా శక్తిని పెంచే ఎలాంటి అంశాన్ని కానీ క్రీడను గాని తాలిబన్ పెద్దలు ఒప్పుకోరు. దానిలో భాగంగానే ఆడేవాళ్లలో ఆలోచనా సామర్థ్యాన్ని పెంచే చదరంగాన్ని వాళ్లు నిషేధించినట్టు పరిస్థితులను గమనిస్తున్న వారు చెబుతున్నారు. మరి రానున్న రోజుల్లో ఆ మత చాందస ప్రభుత్వం ఇంకెన్ని నిషేధాలు తెస్తుందో చూడాలి. 7వ శతాబ్దం నుంచే భారతదేశంలో చదరంగాన్ని ఆడుతున్నట్టు చరిత్రలో ఉంది. దీనిని 'చతురంగ' పేరుతో అప్పట్లో పిలిచేవారు. మేధస్సుకు పదును పెడుతూ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సాగే ఈ ఆట భారత్ నుంచి పర్షియాకు అక్కడ నుంచి అరబ్ దేశాలకు ఆపై యూరప్ కంట్రీలకు పాకింది. చిత్రమేంటంటే మిగిలిన అరబ్ కంట్రీలు చదరంగాన్ని నాలెడ్జ్‌ని పెంచే ఒక ఆటగా ఆదరిస్తుంటే తాలిబన్లు మాత్రం ఈ ఆటను ఒక పాపంలా చూస్తూ నిషేధించడం ఎంతో బాధాకరం అంటున్నారు చెస్ క్రీడాభిమానులు.

## ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్లపై బీసీసీఐ చర్యలు

### స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధింపు



ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినందున ఈ విజయం జట్టుపై ఎటువంటి ప్రభావం చూపదు. మరోవైపు ఓటమి తర్వాత ఆర్సీబీ పాయింట్ల పట్టికలో ఖచ్చితంగా నష్టాన్ని చవిచూసింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌పై బీసీసీఐ చర్య తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ 48 బంతుల్లో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇది కాకుండా అభిషేక్ శర్మ 34 పరుగులు చేశాడు. ఆర్సీబీ తరఫున బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఆర్సీబీ జట్టు 19.5 ఓవర్లలో 189 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ తరఫున బ్యాటర్లలో ఫిల్ సాల్ట్ 32 బంతుల్లో అత్యధికంగా 62 పరుగులు చేశాడు. ఇది కాకుండా విరాట్ కోహ్లీ 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. హైదరాబాద్ తరఫున బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్ గరిష్టంగా 3 వికెట్లు పడగొట్టాడు.

## విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

### టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు
### కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని



పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాలు వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు.

# భైరవం' అందరూ రిలేట్ అయ్యే ఎమోషన్స్ తో గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా

## తప్పకుండా అందరికీ నచ్చుతుంది: హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి దర్శకుడిగా విజయ్ గారిని ఎంచుకోవడానికి కారణం?**

–నాకు కమర్షియల్ హీరోగా మంచి పేరు వచ్చింది. తర్వాత కొన్ని స్టైలిష్ సినిమాలు చేయడం జరిగింది. అప్పుడు మాస్ కనెక్ట్ అవుతున్నారా లేదా అనే ఆలోచన ఉండేది. అందరూ రిలేట్ చేసుకునే ఒక రూరల్ స్టోరీ చేయాలని ఉండేది. అలాంటి సినిమా కోసం చూస్తున్నప్పుడు ఈ కథ దొరికింది. ఈ కథని మన సెన్సిబిలిటీస్ కి తగ్గట్టు ప్రజెంట్ చేసే గల దర్శకుడు విజయ్ గారు అనిపించింది. నేను కూడా కొన్ని రీమిక్స్ చేశాను. వాటి నుంచి నేర్చుకున్నాను. రాక్షసుడు నాకు మంచి సక్సెస్ ఇచ్చిన సినిమా. భైరవం రీమేక్ లా కాకుండా స్ట్రైట్ సినిమా గానే చూడాలి. డైరెక్టర్ తెలుగు ఆడియన్స్ కి తగ్గట్టు అన్ని మార్పులు చేసి చాలా అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దారు. ఇది అందరూ రిలేట్ అయ్యే ఎమోషన్స్ తో ఉంటుంది.

**రోహిత్ గారు, మంచు మనోజ్ క్యారెక్టర్స్ గురించి?**

–రోహిత్ గారు మనోజ్ గారు ఇద్దరు కూడా చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ముందు రోహిత్ గారికి కలిసి ఈ క్యారెక్టర్ గురించి ఆయనకు చెప్పిన వెంటనే అంగీకరించారు. తర్వాత మిరాయ్ పోస్టర్లో మనోజ్ గారిని చూసి ఆ క్యారెక్టర్ కి మనోజ్ గారు అయితే బాగుంటుందని ఆయనని సంప్రదించాం. ఆయనకు కూడా కథ నచ్చింది. ఈ కథకి వారిద్దరూ పర్ఫెక్ట్ గా మ్యాచ్ అయ్యారు. ఈ కథకి ఇద్దరు కూడా చాలా ఎక్సైట్ అయ్యారు.

–ఈ సినిమాకి అందరూ కూడా చాలా ఫ్రెష్ కాస్టింగ్ కుదిరింది. నేను మనోజ్ గారు రోహిత్ గారు సినిమాలకి కొంతకాలంగా బ్రేక్ ఇచ్చిన వాళ్ళమే. నా సినిమా వచ్చి దాదాపు నాలుగు ఏళ్ళు అవుతుంది. అలాగే రోహిత్ గారు, మనోజ్ గారు కూడా బ్రేక్ లో ఉన్నారు. ఇందులో క్యారెక్టర్స్ ని చూస్తున్నప్పుడు తప్పకుండా అందరూ చాలా ఫ్రెష్ గా ఫీల్ అవుతారు.

**అతిథి శంకర్ గురించి ?**

–అతిథి శంకర్ గారు వెరీ నైస్ పర్సన్. వెరీ ఎనర్జిటిక్. మా అందరితో కలిసిపోయింది. తను చాలా మంచి యాక్టర్ అవుతుంది. తను మంచి సింగర్, డాన్సర్. చాలా టాలెంటెడ్.

**ట్రైలర్ లో ఒక పూనకం షాట్ ఉంది కదా.. దాని గురించి చెప్పండి?**

–నాకు మెయిన్ గా నచ్చిన పార్ట్ అది. కథలో దాన్ని చాలా అద్భుతంగా వాడడం జరిగింది. ఆ సర్ ప్రైజ్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా ఎమోషనల్ ఇంపాక్ట్ ఇచ్చే సినిమా ఇది.

–ఈ సినిమా ట్రీట్మెంట్ చాలా కొత్తగా ఉంటుంది. మీరు ఒకవేళ తమిళ్ లో వెర్షన్ చూసినా కూడా ఈ సినిమా మీకు చాలా నచ్చుతుంది. కేవలం ఆ సినిమా సోల్ మాత్రమే తీసుకొని తెలుగు ఆడియన్స్ కు తగ్గట్టుగా అద్భుతంగా మలచడం జరిగింది.

–నన్ను ఇష్టపడిన ప్రతి ఆడియన్ కోసం భైరవం సినిమా చేశాను. తప్పకుండా ఈ సినిమా మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఆడియన్స్ చాలా మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఫీల్ అవుతారు.

**మీరు ఎంచుకునే కథలు చాలా యూనిక్ గా ఉంటాయి. కథల విషయంలో మీ నాన్నగారి ఒపీనియన్ ఉంటుందా?**

–నేను కథని సెలెక్ట్ చేసుకుంటాను. తర్వాత నాన్నగారి ఒపీనియన్ అడుగుతాను. ఆయన జెడ్జ్మెంట్ చాలా బావుంటుంది. నాకు థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమాలు చేయడం ఇష్టం. చిన్నప్పుడు నుంచి అలాంటి సినిమాలు చూస్తూనే పెరిగాను. మనం థియేటర్లోకి వెళ్ళిన తర్వాత మన కష్టాలు మర్చిపోవాలి. అయితే కమర్షియల్ సినిమాల్లో కూడా ఒక కొత్తదనం ఉండాలి. అల్లుడు శ్రీను, జయ జానకీ నాయక.. ఇవన్నీ కూడా కొంతపంథాలో సాగిన సినిమాలే. ప్రతి సినిమాలో ఒక కొత్తదనం ఇవ్వడానికే ప్రయత్నిస్తాను.

**మీరు ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది బెస్ట్ డాన్సర్.. ఈ సినిమాలో డాన్స్ మూమెంట్స్ ఆశించవచ్చా?**

–తప్పకుండా. ఇందులో రెండు డ్యాన్స్ సాంగ్స్ ఉన్నాయి. గిచ్చమాకే సాంగ్ పర్ఫెక్ట్ ఫెస్టివల్ వైబ్ తో ఉంటుంది. అలాగే మరో డ్యాన్స్ నెంబర్ కూడా వుంది. మంచి డాన్స్ మూమెంట్స్ కుదిరాయి.

–శ్రీ చరణ్ పాకాల అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చాడు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆర్ఆర్ ఎక్స్ట్రాడినరీగా ఉంటుంది. చాలా కొత్త సౌండ్ ఉంటుంది.

–హరికే వేదాంత కెమెరా వర్క్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్ కి చాలా మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

**దాదాపు నాలుగు ఏళ్ళు గ్యాప్ వచ్చింది కదా.. ఈ గ్యాప్ లో ఎలాంటి కథల మీద వర్క్ చేశారు?**

–హైందవ స్క్రిప్ట్ ఓకే చేసి దాదాపు మూడేళ్లు అవుతుంది. అది నాకు చాలా పాషనేట్ ప్రాజెక్టు. హైందవ ,టైసన్ నాయుడు తర్వాత ఇంకేది చేయకూడదు అనుకున్నాను. ఈ ప్రాసెస్ లో ఉన్నప్పుడు అనుకోకుండా భైరవం, కిష్కిందపురి వచ్చాయి. ఈ రెండు ప్రాజెక్టులు కూడా నాకు చాలా ఎక్సైట్ చేశాయి. కిష్కిందపురి చాలా కొత్త జోనర్ సినిమా. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

**ఇప్పటివరకు మీరు చేసిన సినిమాల్లో మీకు ఇష్టమైన జానర్ ఏంటి?**

–ప్రతి సినిమాని కూడా ఎంజాయ్ చేస్తూనే చేస్తాను. ప్రతి సినిమాకి నా అటాచ్మెంట్ ఒకేలానే ఉంటుంది.

**భైరవం టైటిల్ గురించి?**

–ఈ సినిమాలో హీరో కొలిచేది కాలభైరవుడ్ని. కథలో నుంచే ఆ టైటిల్ వచ్చింది.

–ఈ సినిమా కోసం మ్యాసీవ్ టెంపుల్ సెట్ వేసాం. అది చాలా రియల్ గా వచ్చింది. హ్యాట్సాఫ్ టు ఆర్ డైరెక్టర్ బ్రహ్మ కడలి గారు.

**నిర్మాత రాధా మోహన్ గారి గురించి?**

–నాకు చాలా ఇష్టమైన ప్రొడ్యూసర్. నన్ను ఫస్ట్ నమ్మిన వ్యక్తి. ఆయనతో రెండు మూడు ప్రాజెక్టులు చేయాలనుకున్నాను. కానీ కుదరలేదు. ఈ సినిమాతో అన్ని సెట్ అయ్యాయి. చాలా పాషన్ తో సినిమా నిర్మించే ప్రొడ్యూసర్.

**పూరి జగన్నాథ్ గారితో మీరు సినిమా చేయబోతున్నారని వార్తలు వస్తున్నాయి ?**

–ఒకటి రెండుసార్లు కలిసాము. కచ్చితంగా ప్లాన్ చేస్తాము.

–డిఫరెంట్ సినిమాలు చేయాలనే ఆలోచన ఉంది. అందుకే భైరవం, టైసన్ నాయుడు, హైందవ, కిష్కిందపురి.. దేనికి అదే ప్రత్యేకమైన నటవంటి సినిమాలు. ఈ నాలుగు కూడా ఆడియన్స్ కి కొత్త ఎక్స్పీరియన్స్ ని ఇవ్వబోతున్నాయి.





# నిజాయితీకి అర్థం ఉంటే అది మా సినిమా 'నిలవే'

## ప్రెస్ మీట్‌లో హీరో సౌమిత్ రావు

**ఎక్స్‌పోజింగ్ లేదని, బూతులు లేవని, వైరల్ అవ్వదని అన్నారు.. కానీ మేం చెప్పాలనుకున్న కంటెంట్‌తోనే సినిమా చేశాం : దర్శకుడు సాయి వెన్నం**

సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన 'నిలవే' చిత్రానికి సౌమిత్ రావు, సాయి వెన్నం దర్శకత్వం వహించారు. POV ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తాహెర్ సినీ టెక్ సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి పాత్రల్ని పరిచయం చేశారు. సంతోషం, నమ్మకం, అలక, పిలుపు అంటూ అన్ని రకాల ఎమోషన్స్‌కు సంబంధించిన 'నిలవే' పోస్టర్‌లను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్ మాట్లాడుతూ..

హీరో సౌమిత్ రావు మాట్లాడుతూ .. ''నిలవే' ఓ మంచి మ్యూజికల్ లవ్ డ్రామాగా రాబోతోంది. అంతా కొత్త వాళ్లం కలిసి చేస్తున్నాం. కొత్త వాళ్లు కూడా మంచి చిత్రాలను తీస్తారు. మేం ఎంతో నిజాయితీతో ఈ మూవీని చేశాం. మా కంటెంట్ బాగుందని ఆడియెన్స్ చెప్పాలి. మా సినిమా బాగుందని ఆడియెన్స్ ఫీల్ అయ్యేలా చేయాలని ప్రయత్నిస్తున్నాం. మా మూవీని ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలి. నిజాయితీకి అర్థం ఉంటే అది మా 'నిలవే' సినిమా. మా చిత్రం అందరినీ సర్ ప్రైజ్ చేస్తుంది' అని అన్నారు.

దర్శకుడు సాయి వెన్నం మాట్లాడుతూ .. 'మా పేర్లు ఎవ్వరికీ తెలియకపోవచ్చు. మాది చిన్న టీం కావొచ్చు. కానీ మా కాన్సెప్ట్, మా సినిమా చాలా పెద్దగా ఉంటుంది. ఇదొక అందమైన ప్రేమ కథ. ఓ వ్యక్తి జీవితంలో జరిగే ప్రయాణమే 'నిలవే'. మ్యూజిక్‌ని లవ్‌తో చూపించాలని అనుకున్నాం. మేం కథ పైన ప్రేమతో ఎంతో కష్టపడి 'నిలవే' చిత్రాన్ని తీశాం. టీజర్ చూస్తే నిజాయతీగా ఉంటుంది. ఎక్స్‌పోజింగ్ లేదని, డైలాగుల్లో బూతులు లేవని, వైరల్ అవ్వదని చాలా మంది చెప్పారు. కానీ మా కంటెంట్ మాత్రమే చెప్పాలని టీజర్ కట్ చేశాం. 'నిలవే' చాలా మంచి సినిమా. అందరూ మా సినిమాకు సపోర్ట్ చేయండి' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ .. ''నిలవే' ట్రైంకి నా చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. కానీ నా మీద నమ్మకంతో సినిమాను ఇచ్చారు. ఈ మూవీకి కొత్త మ్యూజిక్‌ను ఇచ్చాం. సినిమా, కథ నుంచే ఇంత మంచి సంగీతం వచ్చిందని నేను నమ్ముతున్నాను. ఈ మూవీని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. మంచి చిత్రానికి అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

కెమెరామెన్ దిలీప్ కే కుమార్ మాట్లాడుతూ .. ''నిలవే' లాంటి మంచి చిత్రానికి పని చేయడం ఆనందంగా ఉంది. 'నిలవే' మ్యూజిక్ విన్న తరువాత దానికి తగ్గ విజువల్స్ ఇవ్వడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. మా సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుంది. మా సినిమాకు అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

లిరిక్ రైటర్ ఎమ్‌వి.ఎస్. భరద్వాజ్ మాట్లాడుతూ .. 'సౌమిత్ రావు, నేను కలిసి షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ తిరిగాం. అప్పటి నుంచి ఈ కాన్సెప్ట్ గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాం. ఇందులో పెద్ద బడ్జెట్, క్యాస్టింగ్ లేకపోవచ్చు.. కానీ పెద్ద డ్రీమ్, మంచి కాన్సెప్ట్ ఉంటుంది. ఇది చాలా మంచి చిత్రం అవుతుంది. సినిమా చూశాక నచ్చితేనే అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

లిరిక్ రైటర్ కోటి మాట్లాడుతూ .. ''నిలవే' కథ విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. కళ్యాణ్ అన్న మంచి సంగీతాన్ని అందించారు. ఇందులో మంచి పాటలు రాసే అవకాశం ఇచ్చినందుకు సౌమిత్ అన్నకి, సాయి అన్నకి థాంక్స్. ఈ చిత్రం అందరినీ కచ్చితంగా కదిలిస్తుంది. అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

నటీనటులు: సౌమిత్ రావు, శ్రేయాసి సేన్, హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్దార్థ్ గొల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు.

టెక్నికల్ టీమ్ :

బ్యానర్ – POV ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్

నిర్మాతలు: సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాడి

దర్శకత్వం – సౌమిత్ రావు, సాయి వెన్నం

సహ–నిర్మాతలు: వెంకట్ కొణకండ్ల, సంజనా కృష్ణ, తాహెర్ సినీ టెక్

సంగీతం: కళ్యాన్ నాయక్

సినిమాటోగ్రఫీ: దిలీప్ కే కుమార్

అడిషనల్ సినిమాటోగ్రఫీ – జగదీష్ వర్మ

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: అన్వేష్ పెరటి, అజయ్ కుమార్ పుప్పల

లైన్ ప్రొడ్యూసర్లు: సునందా ఐథాని, సుష్మిత్ దేవి

పాటలు: ఎమ్‌వి.ఎస్. భారద్వాజ్

అడిషనల్ లిరిక్స్ – కోటి

ప్రొడక్ష్ డిజైనర్స్– కట్టి శివరామ కృష్ణ, జియా ఘోష్

అడిషనల్ ప్రొడక్షన్ డిజైనర్ – నూరా సయ్యద్

ఎడిటర్: సత్య.జి

మేకప్ అండ్ హెయిర్ – రవడ శీను, నవీన్ చౌదరి

పి ఆర్ ఓ: బియాండ్ మీడియా(నాయుడు సురేంద్ర కుమార్– ఫణి కందుకూరి)

# థియేటర్ల బందుపై క్లారిటీ ఇచ్చిన తెలుగు ఫిలిం ఛాంబర్

ఇటీవల కాలంలో ఇరు తెలుగు రాష్ట్రాలలోనూ థియేటర్లు బందు కాలు ఉన్నాయని వినిపిస్తున్న కొన్ని వార్తలను బేస్ చేసుకుని ఈ మీటింగ్ పెట్టడం జరిగింది. దీనికై ఉదయం 11 గంటల నుండి ఫిలిం ఛాంబర్ లో ఒక మీటింగ్ నిర్వహించాము. ఈ మీటింగ్ కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ప్రస్తుతం థియేటర్ల పరిస్థితిపై ఉన్న కొన్ని సమస్యకు పరిష్కారం వచ్చేలా ఆ కమిటీ పని చేయబోతుంది. దీనికి సంబంధించిన ఎటువంటి వార్తలేనా ఫిలిం ఛాంబర్ ఇంకా అనుసంధాన సంస్థల నుండి బయటకు వస్తే కేవలం ఆ వార్తలను మాత్రమే ప్రచారం చేయండి. అంతేకానీ బయటనుండి వేరే ఇతర వార్తలు ఏమైనా వస్తే వాటిని దయచేసి నమ్మకండి, ప్రచారం వచ్చిన బయట వారు ఎవరు వచ్చి ఆ కష్టాల నుండి బయటకి తీసుకున్నారు. కేవలం ఇండస్ట్రీ మాత్రమే ఆ కష్టాలను స్వయంగా బయట పడుతుంది. అలాగే ఏదో ఒక సినిమాను టార్గెట్ చేసి థియేటర్లు బంద్ చేస్తున్నారు అనే వార్తను పూర్తిగా ఖండిస్తున్నాము. ఇండస్ట్రీకి మంచి జరిగే విధంగానే ఎంత త్వరగా వీలైతే



వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఈ చర్చలు గత కొన్ని రోజులుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వివిధ రకాల వార్తలు బయటకు వస్తుండగా దీనిపై ఫిలిం ఛాంబర్ ఓ స్పష్టత ఇచ్చింది. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ కార్యదర్శి కేఎల్ దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ... "ఇటీవల సమస్యల గురించి చర్చలు జరగాయి. మే 1వ తారీకు నుండి థియేటర్లు మూతపడతాయని వార్త బయటకు వెళ్ళింది. కానీ అలా థియేటర్లు మూసి వేయడం అనేది జరగడం లేదు. అది పూర్తిగా ఊహగానం మాత్రమే. ఈనెల 30వ తేదీన ఈసీ మీటింగ్ ఉండబోతుంది. ఆరోజు మూడు సెక్టార్లకు నుండి ఒక కమిటీ నిర్మించబోతున్నాము. ఓ నిర్ణీత సమయంలోనే ఈ చేయకండి. ఎందుకంటే అటువంటి అబద్ధపు వార్తలు కేవలం చిత్ర పరిశ్రమలో అనవసరమైన ఆటంకాలు తీసుకొస్తున్నాయి. అలాగే ఈ విషయంపై అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడతాము. గతంలో కూడా కొన్ని సమస్యలకు ప్రభుత్వంతో కూర్చుని చర్చించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు కూడా చర్చించబోతున్నాము. చిత్ర పరిశ్రమలో ఎటువంటి కష్టాలు అంత త్వరగా ఈ సమస్యల నుండి బయట పడి ముందుకు వెళ్తాము" అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రసన్నకుమార్, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, కెఎల్ దామోదర్ ప్రసాద్, భరత్ భూషణ్, వెంకటేశ్వర రావు, సునీల్ నారంగ్, అనుపం రెడ్డి, భరత్ చౌదరి, టి ఎస్ రాంప్రసాద్, సి కళ్యాణ్, ముత్యాల రామదాస్, ఎం సుధాకర్ తదితరులు.

# "దండుపాళ్యం, కాంతారా" కోవలో తెలుగులో త్వరలో విడుదల కామున్న కన్నడ బ్లాక్ బస్టర్ "డేంజర్ బాయ్స్"

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన "అపాయవీడి హెచ్చరిక" చిత్రం "డేంజర్ బాయ్స్" పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. యశశ్విని క్రియేషన్స్ – గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ – పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన –దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి!!



వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ముఖ్య తారాగణంగా విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కి సంగీత దర్శకుడు – ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం. సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ "డేంజర్ బాయ్స్" చిత్ర సంచలన విజయంలో సముచిత పాత్ర పోషించాయి. "దండుపాళ్యం, కాంతారా" తదితర చిత్రాల కోవలో... కన్నడలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ చిత్రం తెలుగులోనూ అదే స్థాయి విజయాన్ని అందుకోవడం ఖాయమని చిత్ర సమర్పకులు – ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ పేర్కొన్నారు. జూన్ ద్వితీయార్థంలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్న "డేంజర్ బాయ్స్" ప్రి–రిలీజ్ వేడుక జూన్ 1న భారీ స్థాయిలో జరగనుంది!!

# ఈ విజయ"వైభవం"మాకు చాలా ప్రత్యేకం!!

## –హీరో రుత్విక్, డైరెక్టర్ సాత్విక్

"వైభవం" చిత్రానికి వస్తున్న విజయ స్పందన తమకు ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని... ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమైన సాత్విక్... హీరోగా ఇంట్రడ్యూస్ అయిన రుత్విక్ పేర్కొన్నారు. వీరిద్దరూ సొంత అన్నదమ్ములు కావడం విశేషం. విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయమవుతూ... తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "వైభవం" ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు వచ్చి... అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరాభిమానాలు విశేషంగా చూరగొంటోంది. ఇక్రా ఇద్రిసి కథానాయకి. భావోద్వేగాలకు, మానవతా విలువలకు పెద్ద పీట వేస్తూ క్లీన్ ఫ్యామిలి ఎంటర్టైనర్ గా తెరరకెక్కిన "వైభవం" దక్కించుకుంటున్న విజయవైభవం పట్ల ఈ సోదరులు తమ హర్షాతిరేకం వ్యక్తం చేశారు. థియేటర్లలో వస్తున్న స్పందన రెండేళ్లకు పైగా తాము పడిన కష్టం మర్చిపోయేలా చేసిందని వారు తెలిపారు. ఈ చిత్రం రూపకల్పనలో సహాయసహకారాలు అందించిన నటీనటులు, సాంకేతికనిపుణులు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా రుత్విక్ – సాత్విక్ కృతజ్ఞతలు తెలిపారు!!



# గేమ్‌ఛేంజర్ ఏడున్నర గంటల నిడివి.. చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని ఉద్దేశించి చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా నిడివి ఏడున్నర గంటలన్నారు. శంకర్‌తో వర్క్ చేయడం తనకు మంచి అనుభూతిని అందించలేదన్నారు. గేమ్‌ఛేంజర్‌కు ఎడిటర్‌గా నేను కొంతకాలం వర్క్ చేశా. నేను వర్క్ చేసినప్పుడు ఆ సినిమా నిడివి సుమారు ఏడున్నర గంటలు. దానిని నేను మూడు గంటలకు ట్రిమ్ చేశా. మూడేళ్ల తర్వాత నాకు వేరే కమిట్‌మెంట్స్ ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి పక్కకు జరగాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తు ఇది నాకు సరైన అనుభూతిని అందించలేదని షమీర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'గేమ్ ఛేంజర్' నిడివి గురించి ఎడిటర్ చెప్పిన మాటలు తమని షాక్‌కు గురిచేస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. నేను అనుకున్న దానిప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సివచ్చింది. దీంతో కథ అనుకున్నవిధంగా రాలేదని శంకర్ అన్నారు.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756